నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
06.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
28 ఆగస్టు 2024
పేజీలు 8

దివ్య దేశ్‌ముఖ్

ప్రపంచ జూనియర్ బాలికల చెస్ చాంపియన్‌షిప్‌లో దివ్య దేశ్‌ముఖ్ విజేతగా నిలిచింది. జూన్ 13న గాంధీనగర్‌లో జరిగిన చెస్ ఆఖరి రౌండ్ పోరులో 18 ఏండ్ల దివ్య బల్గేరియాకు చెందిన బోలోస్లవా క్రస్టెవాపై విజయం సాధించింది. దీంతో టోర్నీలో మొత్తం 11 పాయింట్లకు 10 పాయింట్లు దక్కించుకుంది. మరియమ్ మిక్చియాన్ (అర్మేనియా), అయాన్ అల్లవెర్డియెవా (అజర్‌బైజాన్) రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. ఓపెన్ విభాగంలో నోగర్‌బెక్ కజిబెక్ (కజకిస్థాన్) విజేతగా నిలిచాడు.

ఒలింపిక్స్‌లో తెలంగాణ క్రీడాకారులు

1) నిఖత్ జరీన్, నిజామాబాద్ (బాక్సింగ్)
2) ఆకుల శ్రీజ, హైదరాబాద్ (టేబుల్ టెన్నిస్)
3) ఇషా సింగ్, హైదరాబాద్ (షూటింగ్). మహిళల 25 మీటర్ల స్పోర్ట్స్ పిస్టల్ వ్యక్తిగత ఈవెంట్‌లో పోటీపడింది.

	ఇప్పటి వరకు భారత్ సాధించిన పతకాలు				
క్ర.స	క్రీడ	స్వ	ర	కా	మొత్తం
1)	హాకీ	8	1	4	13
2)	షూటింగ్	1	2	4	7
3)	అథ్లెటిక్స్	1	3	0	4
4)	రెజ్లింగ్	0	2	6	8
5)	బ్యాడ్మింటన్	0	1	2	3
6)	వెయిట్ లిఫ్టింగ్	0	1	1	2
7)	బాక్సింగ్	0	0	3	3
8)	టెన్నిస్	0	0	1	1
మొత్తం		10	10	21	41

2024లో పతకాలు సాధించిన భారతీయులు

మనూ భాకర్

- పారిస్ ఒలింపిక్స్‌లో మనూ భాకర్ 10 మీ. ఎయిర్ పిస్టల్ విభాగంలో కాంస్యం సాధించింది. హర్యానా రాష్ట్రానికి చెందిన మనూ భాకర్ ఒలింపిక్స్‌లో షూటింగ్‌లో పతకం సాధించిన తొలి భారతీయ మహిళా షూటర్‌గా రికార్డు సృష్టించింది. దక్షిణ కొరియా షూటర్లు ఓహ్ యే జిన్ స్వర్ణం, కిమ్ యేజీ రజతం గెలిచారు. మనూ భాకర్ కోచ్ జస్పాల్ రాణా.

షూటింగ్‌లో పతకాలు

- రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్, రజతం (2004)
- అభినవ్ బింద్రా, స్వర్ణం (2008)
- గగన్ నారంగ్, కాంస్యం (2012)
- విజయ్ కుమార్, రజతం (2012)

స్వప్నిల్ కుసాలే

- మహారాష్ట్రకు చెందిన స్వప్నిల్ కుసాలే 50 మీ. మెన్స్ త్రీ పొజిషన్ షూటింగ్‌లో కాంస్యం గెలుచుకున్నాడు. యకున్ (చైనా) స్వర్ణం, కులీష్ (ఉక్రెయిన్) రజతం గెలిచారు.

షూటింగ్ మిక్స్‌డ్ ఈవెంట్

- షూటింగ్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ ఈవెంట్‌లో మనూ భాకర్-సరబ్ జోతి సింగ్ జోడీకి కాంస్య పతకం దక్కింది. కొరియా పై ఇండియా 1610 పాయింట్ల తేడాతో నెగ్గారు. దీంతో మనూ భాకర్ పారిస్ ఒలింపిక్స్‌లో రెండో మెడల్‌ను సాధించింది.
- మనూ భాకర్ ఒకే ఒలింపిక్స్‌లో 2 పతకాలు సాధించిన తొలి భారత అథ్లెట్‌గా చరిత్ర సృష్టించింది.

రెండు పతకాలు సాధించిన భారతీయులు

- 1900 పారిస్ ఒలింపిక్స్‌లో బ్రిటిష్ ఇండియన్ నార్మన్ ప్రిచర్డ్ 200 మీ స్ప్రింట్‌లో, 200 మీ హర్డిల్స్‌లో భారత్ తరపున రెండు మెడల్స్ సాధించాడు.
- సుశీల్ కుమార్ 2008 బీజింగ్‌లో కాంస్యం, 2012 లండన్‌లో రజతం సాధించాడు.
- పీవీ సింధు 2016 రియోలో రజతం, 2020 టోక్యలో కాంస్యం గెలుచుకుంది.

హాకీలో కాంస్యం

- భారత్ స్పెయిన్‌ను ఓడించి కాంస్య పతకం గెలుచుకుంది. భారత్ కెప్టెన్ హర్మన్ ప్రీత్ సింగ్ (32వ, 33వ) రెండు గోల్స్ కొట్టగా స్పెయిన్ తరపున ఏకైక గోల్‌ను మిరాల్స్ మార్క్ (18వ) సాధించాడు. హాకీలో 13వ పతకం కావడం విశేషం. 1968, 1972లో భారత్ వరుసగా కాంస్యాలు నెగ్గింది. ఆ తర్వాత 2020, 2024లో కాంస్యాలు గెలిచింది. ఇప్పటి వరకు 8 స్వర్ణాలు, ఒక రజతం, 4 కాంస్యాలు సాధించింది.

అమన్ సెహ్రావత్

- 2024 ఒలింపిక్స్‌లో ఇండియా తరపున పోటీపడ్డ ఏకైక పురుష రెజ్లర్ అమన్. హర్యానాకు చెందిన అమన్ సెహ్రావత్ 57 కేజీల విభాగంలో కాంస్య పతకాన్ని సాధించాడు. ప్యూర్టోరికోకు చెందిన డారియన్ టోయ్ క్రూజ్‌పై గెలిచాడు. దీంతో అమన్ ఒలింపిక్ పతకాన్ని గెలిచిన అతి పిన్న వయస్కుడి (21 ఏండ్ల 24 రోజులు)తో పాటు ఒలింపిక్‌లో పతకం సాధించిన 7వ భారతీయుడిగా రికార్డు నెలకొల్పాడు. ఈ రికార్డు పీవీ సింధు (2016లో రజతం గెలిచినప్పుడు ఆమె వయస్సు 21 ఏండ్ల ఒక నెల 14 రోజులు) పేరుపై ఉంది. అమన్ కోచ్‌లు జగ్‌మందర్ సింగ్, వీరేంద్రర్ దహియా.
- **రెజ్లింగ్‌లో గత పతకాలు:** ఖాశబా జాదవ్ (1952 హెల్సింకి కాంస్యం),
- సుశీల్ కుమార్ (2008 బీజింగ్, కాంస్యం, 2012 లండన్, రజతం),
- యోగేశ్వర్ దత్ (2012 లండన్, కాంస్యం), సాక్షి మాలిక్ (2016 రియో, కాంస్యం), రవి దహియా (2020 టోక్యో, రజతం), బజరంగ్ పునియా (2020 టోక్యో, కాంస్యం).

నీరజ్ చోప్రా

- జావెలిన్ త్రోలో నీరజ్ చోప్రా 89.45 మీ. విసిరి రజత పతకాన్ని సాధించాడు. ఈ పోటీల్లో పాకిస్థాన్‌కు చెందిన అర్షద్ నదీమ్ 92.97 మీ. విసిరి స్వర్ణం సాధించాడు. కాంస్యం గ్రెనడాకు చెందిన అండర్సన్ పీటర్స్ 88.54 మీ. విసిరి కాంస్యం గెలిచాడు.

ఒలింపిక్ ఆర్డర్

- ఒలింపిక్ ఉద్యమాన్ని విస్తృతపరచడంలో కీలక పాత్ర పోషించిన అభినవ్ బింద్రా ఒలింపిక్ ఆర్డర్ అవార్డును అందుకున్నాడు. ఈ అవార్డును 1975 నుంచి అందిస్తున్నారు.
- ఐవోసీ (అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ) 142వ సెషన్ సందర్భంగా చైర్మన్ థామస్ బాక్ ఈ అవార్డును బింద్రాకు అందజేశారు.
- ఒలింపిక్స్‌లో వ్యక్తిగత స్వర్ణం గెలుచుకున్న తొలి భారతీయుడు అభినవ్ బింద్రా. 2008లో 10 మీ. ఎయిర్ రైఫిల్‌లో స్వర్ణ పతకాన్ని సాధించాడు.

క్రీడాకారుల వీడ్కోలు

శ్రీజేష్

- భారత హాకీ జట్టుకు ఒలింపిక్స్‌లో కాంస్యం సాధించడంలో కీలక పాత్ర పోషించిన కీపర్ శ్రీజేష్ జూనియర్ పురుషుల హాకీ కోచ్‌గా వ్యవహరించనున్నాడు.

వినేశ్ ఫొగాట్

- 50 కేజీల కేటగిరీలో ఫైనల్లో తలపడాల్సిన వినేశ్ ఫొగాట్ బరువు 100 గ్రాములు ఎక్కువగా ఉండట వల్ల అనర్హత వేటు పడింది. రెజ్లింగ్‌లో ఫైనల్‌కు చేరిన తొలి భారత మహిళా రెజ్లర్ వినేశ్ ఫొగాట్.

అనర్హత వేటుపడిన క్రీడాకారులు

ఐవోసీ శరణార్థి మనీసా తలాష్

- తమ దేశంలో మహిళా దుర్భర స్థితిపై ఎలుగెత్తిన ఐవోసీ శరణార్థి అఫ్గాన్ బ్రేక్ డ్యాన్సర్ మనీసా తలాష్‌పై అనర్హత వేటు పడింది.
- ఒలింపిక్ ముగింపు ఉత్సవాలు 'రికార్డ్స్' పేరుతో జరిగాయి. అమెరికా స్టార్ జిమ్నాస్ట్ సిమోన్ బైల్స్‌కు కరెన్‌బాస్ ఒలింపిక్ పతకాన్ని అందించింది. పారిస్, లాస్ ఏంజెల్స్ నగరాలకు అనె హిడాల్గో, కరెన్ బాస్ తొలి మహిళా మేయర్లు కావడం విశేషం. ఫ్రాన్స్ స్విమ్మర్ లియాన్ మర్చాండ్ ఒలింపిక్ జ్యోతిని స్టేడియంలోకి తీసుకురాగా ఆ జ్యోతిని ఆర్చేసి అధికారికంగా క్రీడలు ముగిసినట్లు ప్రకటించారు.

క్రీడాకారుడి పేరు	క్రీడ	పతకం	వేదిక	ఆతిథ్య దేశం	సం.
1) ఖాశాబా జాదవ్	రెజ్లింగ్	కాంస్యం	హెల్సింకి	ఫిన్లాండ్	1952
2) లియాండర్ పేస్	టెన్నిస్	కాంస్యం	అట్లాంటా	అమెరికా	1996
3) కరణం మల్లీశ్వరి	వెయిట్ లిఫ్టింగ్	కాంస్యం	సిడ్నీ	ఆస్ట్రేలియా	2000
4) రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్	షూటింగ్	రజతం	ఏథెన్స్	గ్రీస్	2004
5) అభినవ్ బింద్రా	షూటింగ్	స్వర్ణం	బీజింగ్	చైనా	2008
6) విజయేంద్ర సింగ్	బాక్సింగ్	కాంస్యం	బీజింగ్	చైనా	2008
7) సుశీల్ కుమార్	రెజ్లింగ్	కాంస్యం	బీజింగ్	చైనా	2008
9) విజయ్ కుమార్	షూటింగ్	రజతం	లండన్	యూకే	2012
8) సుశీల్ కుమార్	రెజ్లింగ్	రజతం	లండన్	యూకే	2012
10) సైనా నెహ్వాల్	బ్యాడ్మింటన్	కాంస్యం	లండన్	యూకే	2012
11) మేరీకోమ్	బాక్సింగ్	కాంస్యం	లండన్	యూకే	2012
12) గగన్ నారంగ్	షూటింగ్	కాంస్యం	లండన్	యూకే	2012
13) యోగేశ్వర్ దత్	రెజ్లింగ్	కాంస్యం	లండన్	యూకే	2012
14) పీవీ సింధు	బ్యాడ్మింటన్	రజతం	రియో	బ్రెజిల్	2016
15) సాక్షిమాలిక్	రెజ్లింగ్	కాంస్యం	రియో	బ్రెజిల్	2016
16) నీరజ్ చోప్రా	జావెలిన్ త్రో	స్వర్ణం	టోక్యో	జపాన్	2020
17) మీరాబాయి చాను	వెయిట్ లిఫ్టింగ్	రజతం	టోక్యో	జపాన్	2020
18) రవికుమార్ దహియా	రెజ్లింగ్	రజతం	టోక్యో	జపాన్	2020
19) పీవీ సింధు	బ్యాడ్మింటన్	కాంస్యం	టోక్యో	జపాన్	2020
20) లవ్లీనా బొర్గోహెయిన్	బాక్సింగ్	కాంస్యం	టోక్యో	జపాన్	2020
21) బజరంగ పునియా	రెజ్లింగ్	కాంస్యం	టోక్యో	జపాన్	2020
22) హాకీ	హాకీ	కాంస్యం	టోక్యో	జపాన్	2020

ఒలింపిక్స్ ఆతిథ్య నగరాలు, దేశాలు

క్ర.స	సం.	నగరం	దేశం	అత్యధిక బంగారు పతకాలు
1)	1896	ఏథెన్స్	గ్రీస్	అమెరికా
2)	1900	పారిస్	ఫ్రాన్స్	ఫ్రాన్స్
3)	1904	సెయింట్ లూయిస్	అమెరికా	యూఎస్ఏ
4)	1908	లండన్	యూకే	గ్రేట్ బ్రిటన్
5)	1912	స్టాక్‌హోమ్	స్వీడన్	యూఎస్ఏ
6)	1916	బెర్లిన్	జర్మనీ	–
		(మొదటి ప్రపంచ యుద్ధం వల్ల క్రీడలు రద్దయ్యాయి)		
7)	1920	అంట్వెర్ప్	బెల్జియం	యూఎస్ఏ
8)	1924	పారిస్	ఫ్రాన్స్	యూఎస్ఏ
9)	1928	అమ్‌స్టర్‌డామ్	నెదర్లాండ్స్	యూఎస్ఏ
10)	1932	లాస్‌ఏంజెల్స్	యూఎస్ఏ	యూఎస్ఏ
11)	1936	బెర్లిన్	జర్మనీ	జర్మనీ
12)	1940	టోక్యో	జపాన్	–
13)	1944	లండన్	యూకే	–
		(రెండో ప్రపంచ యుద్ధం వల్ల క్రీడలు రద్దయ్యాయి)		
14)	1948	లండన్	యూకే	యూఎస్ఏ
15)	1952	హెల్సింకి	ఫిన్లాండ్	యూఎస్ఏ
16)	1956	మెల్బోర్న్	ఆస్ట్రేలియా	సోవియట్ రష్యా
17)	1960	రోమ్	ఇటలీ	సోవియట్ రష్యా
18)	1964	టోక్యో	జపాన్	యూఎస్ఏ
19)	1968	మెక్సికో సిటీ	మెక్సికో	యూఎస్ఏ
20)	1972	మ్యూనిచ్	పశ్చిమ జర్మనీ	సోవియట్ రష్యా
21)	1976	మాంట్రియల్	కెనడా	సోవియట్ రష్యా
22)	1980	మాస్కో	సోవియట్ యూనియన్	సోవియట్ రష్యా
23)	1984	లాస్‌ఏంజెల్స్	ఎస్ఎస్ఏ	యూఎస్ఏ
24)	1988	సియోల్	దక్షిణ కొరియా	సోవియట్ రష్యా
25)	1992	బార్సిలోనా	స్పెయిన్	యూనిఫైడ్ టీం (మాజీ యూఎస్ఎస్ఆర్ దేశాలు)
26)	1996	అట్లాంటా	యూఎస్ఏ	యూఎస్ఏ
27)	2000	సిడ్నీ	ఆస్ట్రేలియా	యూఎస్ఏ
28)	2004	ఏథెన్స్	గ్రీస్	యూఎస్ఏ
29)	2008	బీజింగ్	చైనా	చైనా
30)	2012	లండన్	యూకే	యూఎస్ఏ
31)	2016	రియో డి జనీరో	బ్రెజిల్	యూఎస్ఏ
32)	2021	టోక్యో	జపాన్	యూఎస్ఏ
33)	2024	పారిస్	ఫ్రాన్స్	యూఎస్ఏ, చైనా
34)	2028	లాస్‌ఏంజెల్స్	యూఎస్ఏ	–